క్లుప్తంగా

శ్రీచాంపూలాల్ జాతరకు ఆలయం ముస్తాబు



రంగులతో ముస్తాబు చేసిన శ్రీచాంపూలాల్ స్వామి ఆలయం

చివ్వెంల(సూర్యాపేట) : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీచాంపూలాల్ స్వామి జాతర గురు, శుక్రవారం జరగనున్న నేపథ్యంలో ఆలయాన్ని కమిటీ సభ్యులు బుధవారం ముస్తాబు చేశారు. రెండు రోజుల పాటు జరగనున్న జాతరలో భాగంగా జిల్లా నుంచే కాకుండా, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి గిరిజనులు వేలాదిగా తరలివచ్చి ఆరాధ్యదైవాన్ని దర్శించుకోనున్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలగిరి (తుంగతుర్తి) : బిక్కేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను మంగళవారం రాత్రి పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.శివకుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదుచేస్తామని అన్నారు. కొద్ది రోజులుగా బిక్కేరువాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లకు నంబర్లు ఉండటం లేదని, ఎక్కువ ట్రాక్టర్లను మైనర్లే నడుపుతున్నారని, దీంతో ప్రమాదాలకు చోటుచేసుకుంటున్నాయని, అయినప్పటికీ ఆర్టీఏ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తుంగతుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ అంబేడ్కర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి, రవీందర్, ఆంజనేయులు, రమాదేవి, స్వాతి, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మద్దిరాల : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీఎం కేసీఆర్ రూ.2కోట్లతో బంజారా భవన్‌ను మంజూరు చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు చౌళ్లతండా సర్పంచ్ లౌవుడ్యా వెంకన్ననాయక్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ పాల్గొన్ని మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు కన్న వీరన్నగౌడ్, వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, శ్రవణ్‌కుమార్, జలేందర్, మధుసూదన్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



ఈటూరులో దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ, ఉద్యాన అధికారులు

నాగారం : మండలంలోని నాగారం, నాగారం బంగ్లా, ఈటూరు, డి.కొత్తపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన ఆకాలవర్షానికి, భారీ ఈదురుగాలులకు దెబ్బతిన్న మామిడి, నిమ్మతోటలను, నేలకొరిగిన వరిపంటలను బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారి పెండోట గణేష్, ఉద్యానశాఖ ప్రాంతీయ అధికారిణి స్రవంతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈదురుగాలులకు మండలంలో 1045ఎకరాల్లో వరిపంట, 115ఎకరాల్లో మామిడిపంట, 25ఎకరాల్లో నిమ్మతోటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈదురుగాలులకు నష్టపోయిన పంటల వివరాల నివేదికను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు రమ్యతేజ, వసిమా, సాయిరాజ్, రైతులు జనార్దన్, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో ఆయన విగ్రహానికి, చిత్రపటానికి వివిధ సంఘాలు, పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, తదితరులు



నాగారంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, తదితరులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



సూర్యాపేట రూరల్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ శోభారాణి



తుంగతుర్తిలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కవిత



పెన్‌పహాడ్ : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం తదితరులు



దురాజ్‌పల్లి : బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేవీపీఎస్, సీపీఎం నాయకులు



తిరుమలగిరి : ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ స్నేహలత



ఆత్మకూర్ (ఎస్) : ఎంపీడీఓ కార్యాలయంలో పూలమాల వేస్తున్న అధికారులు



తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో..



నూతనకల్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



మద్దిరాల : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ ఇంతియాజ్‌ఖాతూన్



భానుపురి : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక, అధికారులు, సిబ్బంది



నాగారం ఎంపీడీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మణి

సదస్సు కరపత్రాల విడుదల



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : 'మన తుంగతుర్తిని మనమే ఏలుకుందాం' పేరుతో ఈనెల 8న మండల కేంద్రంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సదస్సు నిర్వహణ అధ్యక్షుడు, అంబేద్కర్ పూలే ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, కార్యదర్శి బుడిగ మల్లేష్‌యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. ఈసదస్సుకు వివిధ పార్టీల, సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండె బోయిన ఆంజనేయులు, బుక్కరాజు తిరుపతి, దడిపల్లి వెంకట్, పంది ధనుంజయ్, వెంకన్న, సుధీర్, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



తడిసిన మిర్చీని పరిశీలిస్తున్న జ్ఞానసుందర్

నాగారం : ఆకాల వర్షానికి, ఈదురుగాలులకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని నాగారం, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి మాట్లాడారు. వరిపంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, మామిడి రైతులకు ఎకరాకు రూ.2లక్షలు, మిర్చికి రూ.2లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మాచిరెడ్డిపల్లి గ్రామంలో గాలిదుమారానికి ఇళ్ల ధ్వంసమైన ఈదుల పద్మను పరామర్శించి, రూ.4500 ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో పాటు సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, కడియం శ్యాంప్రసాద్, యాకస్వామి, రైతులు ఉన్నారు.

మండలంలో ఆకాలంగా కురిసిన వర్షానికి, ఈదురుగాలులకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు పంట నష్టం కింద అర్థికసాయం అందించాలన్నారు. ఆయన వెంట లింగయ్య, శ్రీను, సోమన్న, వెంకటభిక్షం, వీరమల్లు, దశరథ ఉన్నారు.

మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ

- మంత్రి జగదీశ్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : దేశంలో ఎక్కడా లేని విధంగా మత సామరస్యానికి ప్రతీకగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ముస్లిం మత పెద్దల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలను పురస్కరించుకుని పేద ప్రజలకు కానుకలు అందిస్తోందన్నారు. పండుగలు అనేవి సంతోషంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకునేవన్నారు. అయితే పండుగల వేళ నిరుపేదలు నూతన వస్త్రాలు తెచ్చుకునే పరిస్థితి లేకపోవడాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్గాల ప్రజలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ముస్లింలు చేస్తున్న కఠోర దీక్షలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రియాజ్, సయ్యద్, కౌన్సిలర్లు జహీర్, తాహేర్ పాషా, మొయినుద్దీన్, పిల్లు, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి వీరస్వామి, కె.భిక్షం, అంజయ్య, నాగేష్, లింగయ్య, విజయ్, లక్ష్మీనర్సు, ఇస్తారి, స్వామి, కృష్ణలతో పాటు మరికొంత మంది తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేశగాని అంజయ్య, రాచకొండ అంజయ్య, చిత్తలూరి రమేష్, మొగలగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ స్ఫూర్తితో పాదయాత్ర

- టీపీసీసీ జనరల్ సెక్రటరీలు సుధీర్‌రెడ్డి, మల్లేష్



యాత్రలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో సూర్యాపేట నియోజకవర్గంలో పటేల్ రమేష్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రతి గ్రామంలోనూ చేపట్టారని, ఈ విధంగా రాష్ట్రంలో ఏ కాంగ్రెస్ నాయకుడు పాదయాత్ర చేయలేదని టీపీసీసీ జనరల్ సెక్రటరీలు సుధీర్‌రెడ్డి, మల్లేష్ అన్నారు. నియోజకవర్గంలో టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర బుధవారం ముగింపు సందర్భంగా పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఆశీర్వదించాలన్నారు. అనంతరం పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత ప్రాతిపదికన దేశాన్ని పాలిస్తుందన్నారు. ఈ అసమర్థ పాలనతో గ్యాస్, పెట్రోల్‌తో పాటు నిరుద్యోగ రేటు పెరిగిందన్నారు. భారత్ జోడో యాత్రకు స్ఫూర్తిగా నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టామన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో రాచరిక, నియంత, కుటుంబ పాలన సాగుతుందని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో పాదయాత్రను ఆపాలని చాలామంది చూశారని, అయినా ప్రజల ఆశీర్వాదంతో పాదయాత్రను పూర్తి చేశానని అన్నారు. తన పాదయాత్రతో బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఒక్క గ్రామానికి కూడా వెళ్లి సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. మున్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్‌గా పనిచేస్తున్నారని, ప్రజల కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గట్టు శ్రీనివాస్, ఫరూక్, వెంకన్న, షఫీఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, స్వామినాయుడు, అరుణప్రవీణ్, గంగాభవానీ, దేవేందర్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం



దురాజ్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌ని పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతును అణచివేత దోరణి కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తూ సహజ వనరులను అక్రమంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ధరణి తీసుకొచ్చి ప్రభుత్వ భూములను మాయం చేస్తున్నారని, లక్షల కోట్ల విలువ చేసే ఆస్తులను బినామీ కంపెనీల పేరుతో ఆక్రమించుకున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసి పేపర్ లీకేజీపై ప్రశ్నిస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తుందన్నారు. సమావేశంలో సలిగంటి వీరేంద్ర, పల్స మల్సూర్‌గౌడ్, కర్నాటి కిషన్, అబీద్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. బండి సంజయ్‌ను అక్రమ అరెస్టు చేశారని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, పలస మల్సూర్, అబీద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ.. బండి సంజయ్‌ను వెంటనే బేషరతుగా విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మూల వెంకట్‌రెడ్డి, వై.ధీన్‌దయాళ్, ఎం.యాదగిరి, కె.సోమయ్య, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రమేష్, లింగయ్య, భిక్షం, సంతోష్, సోమిరెడ్డి, వీరన్న, వెంకన్న, అశోక్, రవి, నాగరాజు, కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

పెన్‌పహాడ్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణకు మండల బీజేపీ నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో రాపర్తి వెంకన్న గౌడ్, చామకూరి వెంకటేష్, ఆరె ప్రభాకర్, గుడిపూరి శ్రీనివాస్, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

నూతనకల్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు బుధవారం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాప రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, పున్నయ్య, ఎల్లేష్ తదితరులు ఉన్నారు.

ప్రశ్నించే గొంతును ఆపలేరు

మద్దిరాల : అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతును ఆపలేరని బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ అన్నారు. బుధవారం బండి సంజయ్ అరెస్టుకు నిరసన తెలపడానికి వెళ్తున్న వారిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయినవారిలో వంగూరి రమేష్, బండి మహేష్, వల్లపు అశోక్, విక్రమచారి, రాము, సైదులు, రమేష్, యాకయ్య, చిరంజీవి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం నిరసన వ్యక్తం చేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నాయకులు మల్లేపాక సాయిబాబా, గాజుల మహేందర్, సైదులు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు (ఎస్) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ అక్రమమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకట్‌రెడ్డి, చందా కృష్ణమూర్తి, బైరెడ్డి వెంకటరెడ్డి, జలగం లక్ష్మయ్య, వీరారెడ్డి, జనార్దన్ ఉన్నారు.

అర్వపల్లి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టకుండా బుధవారం మండల కేంద్రంలో మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో జిల్లా నాయకుడు కూర శంకర్, మండల ప్రధాన కార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు, మారపాక రాములు, వేముల సత్తయ్య తదితరులు ఉన్నారు.



దురాజ్‌పల్లి : కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

టెన్త్ పేపర్ లీకేజీపై ఆరోపణలు ఖండిస్తున్నాం

సూర్యాపేటటౌన్ : టెన్త్ పేపర్ లీకేజీలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఉన్నారని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఓ ప్రెస్‌మీట్‌లో అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి నిందారోపణలు చేసే ముందు నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. తాము ఏ రాజకీయ పార్టీకి కూడా అనుబంధంగా వ్యవహరించమని, ఉపాధ్యాయుల శ్రేయస్సు, విద్యారంగ ఉన్నతి కోసమే పని చేస్తామన్నారు. తాండూర్‌లో టెన్త్ పేపర్ లీకేజీకి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు బందప్పకు టీపీయూఎస్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. టీపీయూఎస్ సభ్యుల మనోభావా లను గాయపరిచిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తక్షణమే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన మానుపురి పట్టాభి ఇటీవల మృతి చెందాడు. దీంతో గ్రామ బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు బుధవారం ఆర్థిక సహకారం అందజేశారు. గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ.5వేల నగదు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25కేజీల బియ్యాన్ని అందజేశారు.